# పెను భూతం

భమిడిపాటి రామగోపాలం



"నాలుగు రోజులు చూస్తాను. అయిదోరోజు నువ్వు రాకపోయావో. టెలిగ్రాం యిస్తాను. వెంటనే రమ్మనమని. ఆరో రోజు పొద్దుటికల్లా నువ్విక్కడ వుండకపోతే సాయంత్రానికి నేనక్కడ కొచ్చేనన్నమాటే. అది మాత్రం మరచిపోకు. తెలిసిందా!" అన్నాను.

విశాల చిలిపిగా నవ్వింది. "ఒద్దండి ... ... ఆరోరోజు మీకు కోపం ఒస్తుందిగా! నా మొహం ఏమొహం పెట్టుకు చూస్తారు: మీ ప్రియశిష్యుడు సూర్యం వున్నాడుగా! అతన్ని పంపండి నన్ను తీసుకురమ్మని. అతన్తో నేను ఏడోరోజు సాయంత్రానికి రాకపోతే ఎనిమిదో రోజు మీరు స్వయంగా బైల్దేరి ఒద్దురుగాని."

"నీకంతా వేళాకోళంగా వుంది."

"అందుకే మావాళ్ళంతా నన్నేడిపిస్తూ వుంటారు ... ... ఎందుకే. మీ ఆయన ఎంతసేపూ నీ చెంగు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ కూచుంటాడు. ఏం మందు పెడుతున్నావే — అంటూనూ. తప్పంతా నాదే అన్నట్టు వాళ్ళు మాట్లాడితే నాకు ఒళ్ళు మండుకొస్తుంది."

"తప్పా. తప్పున్నరా! - వాళ్ళు అపార్థం చేసుకుంది కేనా విలుగా-ముచ్చటికేనా మనం ఒక్క మాటు పోట్లాడుకున్నామా! నువ్వన్న దానికి నేనూ. నేనన్నదానికి నువ్వూ గంగిరెద్దుల్లా తల కాయలూపుతూ తందాన తాన అనుకోవడం— సంఘర్షణ లేని జీవితం — ఛీ!"

"ఇంత అదొక్కటే తరువాయి -"

"నీకు తెలియకపోతే పోవచ్చుగాని అది ఎప్పటికి తరవాయే - మాటవరసకి ఈ పుస్తకంలో హీరో హీరోయిన్లు చూడు - చాలా చిన్న సంఘర్షణ ఓదాల్లో పడి దాదాపు మూడు వందల యాభై పేజీల పాటు ఎడబాటు భరిస్తారు...... ఎంత ఇంటరెస్టింగ్‌గా వుందో."

"అవిప్పా, భార్యాభర్తలు ఎడబాటు భరిస్తే మీకు ఇంటరెస్టింగ్‌గా వుందా! ఏమిటిమీకిలాంటి జబ్బు పట్టుకుంది!"

"అబ్బ అది కాదోయ్ ...... ఆ ఎడబాటు లోనే ఒకరి మీద ఒకరికి ఉండిన ప్రేమాభిమానాలు పెల్లుబికి —"

"ఛీ ఛీ - ఇలాంటి పుస్తకం మీరు-వారం రోజుల్నించీ వదలక, చదివిందే చదువుతూ కూచున్నారా!"

"సరేలే. ఎంత బాగుందో నీకేం తెలుసు! - మనకి ఒకసారైనా అలాంటి సంఘర్షణ జరిగితే యెంత బావుణు ...... పోనీ నువ్వుకి ఒక్కసారైనా అలక చూపించేవు కాదు. అలా జరిగితే మనం ఎలా రియాక్ట్ అవుతామో చూసుకునే అదృష్టం లేదా. మనకి!"

"బావుంది కోండి అసలా పుస్తకం లైబ్రరీలో ఇచ్చేసే టైము అయిపోయినట్టుంది; ఇంటికెళ్తున్న తోవలో ఇచ్చేసి మరీ వెళ్ళండి. ఎందుకొచ్చిన పాడు కోరికలు!"

"నిజం విశాలా, కోపం. అలక, విరహం. ద్వేషం, అసూయ-యిలాంటి భావాల్లోనే అనుబంధం పరీక్షకిగురై చిక్కబడుతుంది. ప్రేమలు ద్విగుణీకృతాలవుతాయి. చివరికి చాలా బావుంటుంది... నీకెలా చెప్పడం!

"ఊ! ఏమిటి. మిసౌద!!... ఈ రైలన్నా వచ్చిచావదేం!" అని అంతలోనే నన్ను ఎగతాళి చేసే ధోరణిలో నవ్వసాగింది, విశాల.

నాకేం నచ్చలేదు, ఈ విశాల వరస.

రాత్రంతా నేనూ తనూ వాదించుకొని పోట్లాడుకొని వుండాలి. ప్రొద్దున్న ప్రయాణం అనగా రాత్రంతా నువ్వెంత అంటె నువ్వెంత అని

ఎందుకు జరక్కూడదు! చదువుకొనే రోజులలో- లేదా ప్రేమనింగవుతున్న రోజులలో ఇందిరో, కమలో ఎవరో నాకు మాత్రీ



పర్వత గహ్వరంలో శివాలయం (పచ్మర్రి)

లినోకట్ చిత్రం: వేలూరి రాధాకృష్ణ

# పెనం భూతం

ప్రియురాలు. సరిగ్గా విన్నవే తెలియాలి, విశాలకి. ఆమెకి తెలిసినట్టు నాకు తెలియదు. తెల్లార్తే ప్రయాణం.

రాత్రి భోజనం కాగానే అయిదు నిమిషాలు తమలపాకులు చిలకలు చుట్టివాలికదా ఆ పాన్‌దాన్ అక్కడపెట్టి అత్తయ్య పిలుస్తున్నారు అని ఆ గోడతో చెప్పి వెళుతుంది విశాల. "పాపం. పిచ్చిది!" అనుకొని నేనే శ్రమపడి తమలపాకులు వేసుకొని డాబా ఎక్కడం.

పరుపుమీద మంచిమంచి వాసనలు ఆఘ్రాణిస్తూ తియ్యతియ్యని భావాల్ని పరికరిస్తూ మేలుకొని పడుకోవటం. విశాల రాకకంటే ఆమె కోసం యెదురు చూడటం మధురంగా వుండటం ఆ అనుభవం మాధుర్యం నెమరువేసుకోవటం.

హఠాత్తుగా విశాల రావటం, ఆమె మెట్లెక్కుతున్న సవ్వడికి నే నటుతిరిగి చూసినదగ్గర్నుంచి అక్కడ ఆమె రూపం ఉదయించి నప్పట్నుంచీ ఎదురింటి డాబామీద ఎత్తుగా నిలబెట్టిన డన్‌లప్ వారి ఎర్రని నియాన్ సైనుకాంతి ఆమెకళ్లలో నాకు కనుపించటం. అదంతా ఎర్రని కోరికగా నాకు కనిపించటం ఆమె కట్టుకున్న తెల్లచీర ఎర్రగా. పసుపుపచ్చని ఆమె బుగ్గలు ఎర్రగా. స్వల్ప దరహాసానికి వికసించే ఆమె పలువరుస ఎర్రగా. పాలుపంచి ఆమె తెచ్చిన వెండిగ్లాసు ఎర్రగా, అందులోని పాలు ఎర్రగా.

విశాల నా దగ్గరకు రాకపోవటం పాలగ్లాసు వీలైనంత విసురుగా పరుపుదగ్గర పెట్టేసి ఇదేమిటని నే నాశ్చర్యపడేలోపుగానే డాబా పిట్టగోడ దగ్గరకి వెళ్ళిపోవటం.

నేను వెనగ్గా వెళ్ళి ఆమెని చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించటం ఆమె విసురుగా మోచేతో నన్ను పొడిచేసి విదిలించుకోవటం.

ఓహో. పక్కింటి డాబాగదిలో చదువుకొనే స్టూడెంటు మమ్మల్ని గమనిస్తున్నాడని కాబోలని నేననుకొని అటూయిటూ చూడటం అంతలోనే నన్నామె నొప్పించిన సంగతి మరచి ఆమెని నొప్పించిన సంగతి ఏమిటా అని కలవరపడి మళ్లీ ఆమె దగ్గర చేరడం. బ్రతిమలాడ్డం.

నేను బ్రతిమలాడిన కొద్దీ ఆమె తాడెత్తున లేవటం. కన్నీళ్ళతో ప్రారంభమైన సంభాషణ కఠోర వాక్యాలదాకా వెళ్ళటం—

చివరికి అంత వెడల్పయిన హటారీ లాంటి పరుపునూ ఖాళీగా వదలిపెట్టి ఇటు నేనూ అటు తను విడిగా పడుకుని నిద్రపోవటం! త్రాగనేరని పాలు...

అర్ధరాత్రి దాటాక నాకు మెలకువ రావటం అలవాటు ప్రకారం చేత్తో తడిమితే కటికి రానేల తగలటం అదిరిపడి అటుచూస్తే అలిగి అలిగి పడుకున్న అలివేణి - పరుపు మీద తన అర్ధభాగంలో ఒదిగి పడుకుని కనిపించటం

అది చూచి రాజీ కుదుర్తోందని కాబోలని నేను ప్రక్కన చేరటం

ఇంకా నేనేమీ చెయ్యకముందే విశాల బాణంలాగా లేచి కిందకి వెళ్ళిపోవటం. వాలకం గమనించటానికి నేను సగందాకా మెట్లు దిగేసరికి "అదేమే" అమ్మ పలకరింపుకు "చలేస్తోందత్తయ్యా" అంటూ గది తలుపు గడియ వేసెయ్యడం.

ఇలా మా కెప్పుడైనా జరుగుతుందా! జరిగితే ఎలా వుంటుందోనని విశాల కెప్పుడూ అసలు కుతూహలం లేదేం!

కోపంవస్తే విశాల తమాషాగా ఉంటుంది. పెళ్ళిలో ఓసారి చూశాను. ఎవరో స్నేహితురాలు పెళ్ళికి మూడురోజులు ముందుగా రమ్మని ఈమె ప్రత్యేకంగా ఉత్తరం రాస్తే ఆలస్యంగా వచ్చిందని ఆమెమీద కోప్పడింది. బుంగమూతి పెట్టి, విసుగూ కోపం చూపిస్తూ విసురుగా మాట్లాడుతూ ఏదో ఉత్తమ నాటికలోని పతాక సన్నివేశంలో నటిస్తున్నట్టు చిత్రంగా కనబడ్డాది.

అంతే, నాటినుంచి నేటి వరకు - ఈ నాలుగేళ్ళ ఎనిమిది మాసాలూ - ఔనండి, ఇదిగోనండి, ఓ, అలాగేనండి అయ్యో! ఆలస్యమైందండి మన్నించండంటూ మృ ప్రసన్నంగా మెత్తగా - ఆమెని ఎంతమంది ఎన్ని రకాల పనుల్లో యెంత ఒత్తిడి చేసినా నవ్వుతుంటూ చేసుకోటం తప్ప - ఒక్కసారైనా అలాంటి దృశ్యంలో ఆమెని చూసే అవకాశం కలగలేదు.

"అమ్మయ్య! అదుగో రైలొస్తోంది." అన్నది విశాల. ఎక్కడో మైలుందూరాన్ని పొగచూపించి. నిప్పులేందే పొగరాదు. అనుమాన ధూమం రావాలంటే ఎలాంటి అగ్ని కావాలో! ... ...

"ఊఁ. మరైతే వెళ్లగానే ఉత్తరం రాయి. రేపో ఎల్లుండో మీఅన్నయ్య బొంబాయి వెళ్ళిపోతాడు కాబోలు, నేను రాలేదేమని అడుగుతాడు. నా మీద అలుగుతాడు. కాస్త సర్దిచెప్పు... ... ఏదో అర్జంటు క్యాంపు తగిలింది. వెళ్లేరు. ఏమనుకోవద్దని... అందర్నీ అడిగేనని చెప్పు. అత్తయ్యా వాళ్ళనీ. మీ అక్కతో, మీ బావగారితో మీ వదినగారితో-" అంటున్నాను విశాలిక్కావల్సిన బాధ సంతో.

"మనిషి మనిషినీ పేరుపెట్టి పిల్చి మీరు అడిగేరని చెప్తాగా! మళ్ళీ పెంకితనంగా నవ్వింది.

థాంక్స్ బాబూ, అంతకంటె కావల్సిందేముంది! నేనసలే అందరితోటీ ముభావంగా వుంటానని మీయింట్లో ప్రతీతి. ఆ దురభిప్రాయం పోగొట్టావంటే అంతేచాలు."

"అంతగా వాళ్ళు అడిగితే అదంతా నటన అని చెబుతాలెండి." మళ్ళీ చిలిపిగా నవ్వింది విశాల. "ఈ మధ్య మా వారు జీవితంలో సంఘర్షణలకోసం ప్రయత్నిస్తూ ఎందుకేనా మంచిదని అట్లా ముభావంగా ఉన్నారని నచ్చచెపుతాలెండి."

రైలొచ్చింది.

సెకెండ్‌క్లాస్ కంపార్ట్‌మెంట్లు వెతుకుతూ కాసేపు అటూయిటూ తిరిగాను, లేడీస్ కంపార్

# గాథావళి - 49

## వాణిజ్య ప్రకటనలు



వాణిజ్య ప్రకటనలు ఒకోసారి రేడియో శ్రోతలకు ఎంత చిరాకు కలిగిస్తాయో

తెలియచేసేందుకు మహారాష్ట్ర గవర్నరు శ్రీ చరియన్ దీపావళి నాడు ఆకాశవాణి వాణిజ్య ప్రకటనలకు ప్రారంభోత్సవం చేస్తూ ఒక సంఘటనను ఉటంకించారు.

ఒకసారి న్యూయార్కులో వున్నపుడు శ్రీ నెహ్రూ కార్యభారంతో విసిగి వేసారి కాసేపు హాయిగా సేద తీర్చుకోడానికి సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను రేడియో పెట్టమని కోరారు.

రేడియో త్రిప్పగానే "ఒక్క 25 డాలర్లకే చక్కని అంత్యక్రియ ఏర్పాటు అవుతాయి" అన్న ఒక వాణిజ్య ప్రచారం వినిపించిందట.

మెంట్ ఖాళీగానే ఉంది. విశాల ఎక్కబోయింది. "ఇక్కడ ఒద్దులే" అని, పక్క కంపార్ట్‌మెంట్ దగ్గిర కొచ్చేను. "ఎక్కడో ఓచోట." అని విశాల తొందరపడింది "ఇదీ సెకెండ్ క్లాసేగా" అని ఎక్కబోయింది. పోర్టర్ సూట్‌కేసులోపల పెట్టి డబ్బులు పుచ్చుకు వెళ్ళిపోయాడు. నేను కూడా ఎక్కి "ఇక్కడ కూర్చోవచ్చుంటుంది" అని విశాలని కూర్చోబెట్టాను. కిటికీ దగ్గర కూచుందామని విశాలి ఉబలాటపడింది. అక్కడ అధునికంగా దుస్తులు ధరించిన ఒక స్త్రీ కనబడింది. ఆమె నల్ల కళ్ళద్దాల్లోంచి మమ్మల్నిద్దర్నీ పరీక్షగా చూస్తోంది. వెంటనే నేను సూట్‌కేసు అందుకొని, "ఇక్కడొద్దు విశాలా, లే, ఇంకో చోటికి పోదాం. వేరే కంపార్ట్‌మెంట్లో కూచుందువుగాని పద, ఇంకా టైముంది." అన్నాను. బయల్దేరటానికి సిద్ధపడుతూ, నా వెనక విశాల వస్తున్న అలికిడి కాలేదు. వెనక్కి తిరిగి చూశాను. విశాలకేమీ అర్థంకావట్టుంది. "ఇక్కడ బాగానే ఉందికదా" అన్న భావం మొహంలోకి తెచ్చుకుంది. ఆ ప్రశ్న నోటితో అడగడానికి నలుగుర్లో వచ్చే వరికి ఆమెకి నాదగ్గరున్న చనువు మూగబోయినట్లుంది. తెల్లబోయి చూస్తూ "మీరన్నది నిజమా? ఇపుడు మళ్ళీ యింకో చోటికి మారాలా?" అన్న ప్రశ్న కళ్ళల్లోకి తెచ్చుకుంది.

"లే విశాలా. పోదాం."

"ఒద్దులెండి. ఇక్కడ బాగానే —"

"అదికాదు. లే, నే చెప్తాగా."

"ఏం పరవాలేదు లెస్తురూ, కూర్చున్నాగా"

నేను మాట్లాడలేదు. వెంటనే కంపార్ట్‌మెంట్ దిగాను. ప్లాట్‌ఫారంమీద విశాలి కెదురుగా కిటికీ దగ్గరకొచ్చాను. మా కిద్దరికీ మధ్య ఆ గాగుల్స్ పెట్టుకున్న స్త్రీ. నా మొహంలోని బాధ విశాలికి కనబడినట్టుంది. రాబోయే ఎడబాటుకు దాన్ని ముడి పెట్టుకుని సమర్థించుకున్నట్లు ఆమె స్వల్ప దరహాసం నాకు ధైర్యం చెబుతున్నట్లుంది.

"ఉంటాను విశాలా, నువ్వు బెజవాడ చేరగానే జాబు వ్రాస్తావుగా" అన్నాను వెళ్ళిపోడానికి సిద్ధపడిపోతూ.

గాగుల్స్ పెట్టుకున్న అమ్మాయి హఠాత్తుగా కలగచేసుకుని "గుడ్ మార్నింగ్ మూర్తీ" అన్నది. కళ్ళద్దాలు తీసేసి "నన్ను గుర్తు పట్టలేదా?" అన్నది.

"గు ... గ్గు ... గ్గుర్తుపట్టాను ... నువ్వు ఇందిరవి ... కు ... కుశ ... కుశలాసాగా వున్నావా?" అన్నాను. ఆమె కూలింగ్‌గ్లాసెస్ మళ్ళా కళ్ళకి అమర్చుకుంది.

విశాల కళ్ళల్లో నిరుత్సాహం, ఆందోళన లోతుగా పాతుకొని కనబడ్డాయి. ఇందిరని నేను ముందుగా పలకరించలేదన్న ఆశ్చర్యంతోపాటు అవి ప్రస్ఫుటంగా ముద్రితం కావటానికి ఆ కళ్ళకు వైశాల్యం చాలటంలేనట్లుంది.

"ఊఁ ... విశాలా! ఈమె ఇందిర — నా క్లాస్‌మేట్, మేమంతా వైజాగ్‌లో ఓ యింట్లో అద్దెకుండే వాళ్ళం ... ... ..." విశాల వింటున్నట్టు లేదు.

"ఎక్కడికి వెళుతున్నావిందిరా?"

"తెనాలి"

"విశాల బెజవాడ్లో దిగిపోతుంది ..." నేను నీరసంగా నవ్వాను. "అంతవరకూ తోడుగా వుంటావు ... గ్లాడ్ టు సీయు ... చాలా రోజులైంది నిన్ను చూసి... తెనాల్లో యేం చేస్తున్నావు? ...నీ హజ్‌బెండు కక్కడ పనా?...సారీ. నీకు పెళ్ళయిందా? కంగ్రాచ్యులేషన్స్."

విశాల కిటికీ దగ్గర ఇందిర దగ్గర కొద్దిగా జాగా చేసుకు కూర్చుంది.

"ఈమె విశాల...నా వైఫ్...మూడేళ్ళయింది ...సారీ నాలుగేళ్ళు దాటింది ... వీళ్ళవాళ్ళది బెజవాడ... నైస్ గర్ల్... చాలా సున్నితమైన మనస్సు... కఠినమైనదేదీ చూశ్శేదు; కఠినమైన మాటలు విని తట్టుకోలేదు...ప్లీజ్...బి కైండ్ అండ్ ఫెయిర్ టు హర్ ... నీకు అర్థమైందని అనుకొంటాను."

"అట్లాగేలే..." అన్నది ఇందిర.

"థాంక్యూ..." అన్నాను

విశాల వైపు తిన్నగా చూడటానికి ధైర్యం చాల్లేదు. ఆమెతో మాట్లాడితే నా నోటివెంట క్షమార్పణ వాక్యాలే ఒస్తాయో, ఓదార్పు మాటలే వస్తాయో ఆమె వైపు చూసే నా నేత్రాలు ఎట్లాంటి కుమ్కుదరహాసాలే చేస్తాయో; నా మీద నాకు నమ్మకం లేదు; ఆ క్షణంలో అర్జంటుగా వెళ్ళిపోవడమే పని.

"ఒస్తా... ఉంటాను విశాల... వెళ్ళగానే లెటర్రాయి." వెనక్కి చూడకుండా చేతిరుమాలు ఊపకుండా వెళ్ళిపోవడం కొత్త అనుభవం.

విశాల మనసు కలుక్కుమనుంటుంది. మరో కంపార్ట్‌మెంటులో ఎక్కుదాం రమ్మన్నదగ్గర్నుంచీ రైలు కదిలేలోగానే నేను వచ్చెయ్యటం వరకూ ఈ సంఘటనల్తో ఆమె మనసులో చాలా కల్లోలం రేగిఉండాలి, అందంగా, స్మార్ట్‌గా అతిమర్యాదగా మొహమాటంగా వుండే ఈమూర్తి గారికి ఆడపిల్లల్తో పరిచయం చేసుకుని మరచిపోవడం చాతనవుతుందా? భార్యని వాళ్ళెవరూ కలుసుకోకుండా చేసే కుతిత్వం వుంటుందా అని ఆమె షాక్ అయివుండాలి, ఎప్పుడు తనని రైలుకి దిగబెటటానికొచ్చినా రైలు కదిలేవరకూ అక్కడే నిలబడి పువ్వులనీ, పుస్తకాలనీ చాక్లెట్లనీ, పక్కపొడి పొట్లామనీ ఏదో ఒకటి అందిస్తూ ఉండి రైలు కదిలిపోయాక స్టేషనవతల అమృతపులాంటి వొంపు తిరిగి రైలు కనబడినంత వరకూ అక్కడ ఎదురుగా నిలబడి ఆమెని ధైర్యంగా వుంచేట

(46 వ పేజీ చూడండి)

# పెనం భూతం

( 31 వ పేజీ తరువాయి )

దుకు ఖలవంతాన చిరునవ్వు మొహాన పోసుకునే నేను ఆమెని ఆమె శత్రువులాంటి మనిషికి అప్పజెప్పి దయగా, మర్యాదగా వుండమని విపార్సు చేసి వెళ్లిపోవడం మంచి గుణమిస్తుంది.

* * *

శుక్రవారం విశాలి వెళ్ళింది. శనివారం, ఆది వారం, సోమవారం క్యాంపు. మంగళవారం తిరుగు ప్రయాణం చేసి ఇంటికి చేరేసరికి సాయంత్రం నాలుగైంది. వేననుకున్నట్టుగానే.

విశాల ఉత్తరం రాయనూ లేదు,

ఇందిర రాసిందికూడా.

"ఆమెనలా శిక్షించడం అమానుషం మూర్తి. పోనీ ఏదో మొండిఘటం అయితే మొగవాణ్ణయినా ఆడదాన్నయినా కొట్బుకు తినొచ్చని నేనూ ఒప్పుకుంటాననుకో. కాని మీ ఆవిడుందే. ఏమను కోకు. వట్టి బెదురుగొడ్డు. అందులోనే కొంత మేకపోతు గాంభీర్యంకూడా ఉందిసుమా; లక్షణాలేమీ బీరుపోకుండా. మొదట్లో నువ్వేవరైతే నాకేం లేవోయ్ అన్నట్టు మూతిముడుచుకు కూచుంది. రెండు నిముషాలు గడిచేసరికి చెల్లిచెల్లి అని పదేపదే పలకరిస్తే ఆ పిలుపులో ఎలాటిలాంటి అర్థాలు స్ఫురించాయో ఏమిటో; పాపం. మరింత బిగుసుకు కూచుంది. చివరికి నేనూ ఏమీ మాట్లాడకుండా మాట్లాడకుండా అటు తిరిగి కూచుండి పోతే; నానోటితో నేనే తనేమీ అడక్కుండానే అంతా చెప్పిందాలని; ఎలా చెప్పదో చూస్తానుగా అన్నట్టు నిబ్బరంగాకూడా కూచుంది. ఆమె లెక్క ప్రకారం; మా యిద్దర్లో మొదటి సారిగా నీ పరిచయాన్ని పొందే అదృష్టం (ఛీ. ఇదేమిటి) మూర్తి ఇలాంటిమాయ కథలో నన్నిరికించేవు నాదైనా; శాశ్వతంగా నిన్నుపొందే అదృష్టం తనదైనందుకు తనే అదృష్టవంతురాలు. ఒకొక్క ఉదంత చెప్పి ఆమెనుపోభావా లెక్కొక్క దాన్ని



మార్దంగికుడు - బేలూరు శిల్పం

ఫొటో: సి. డి. కె. మూర్తి

పటాపంచలు చేసేను. (నాయిష్టం వచ్చినట్లు మాట్లాడమన్నావుగా: నువ్వు పరువునష్టం దావా వేసుకుందికి వీలైనంతగా అవాకులు, చెవాకులు వాగేను) "నేనేకాను. నువ్వేకాదు చెల్లీ రాదే చెల్లి నమ్మరాదే చెల్లీ మగవారీ కిలా నమ్మరాదే చెలి" అన్నాను చివరికి "అమ్మదూ. మీవారు వీగదిలో విహ్వాదిలో వున్నంతసేపూ మనసు చెదరనీక్రావు చెరగని ధీరోదాత్త నాయకుడేగాని. ఇవతలి కొస్తే అతను న్యూకళ్ళ యిన్ స్పెకరు. తన క్లాస్ మేట్సు జూనియర్లు కొందరమ్మాయిలు బియ్యేడిలు చదివి మేష్టరమ్మలయి ఈయన పర గణాలలోనె కలిగివున్న అదృష్ట జాతకుడైన దక్షిణ నాయకుడు సుమా. సుజాతా, బాలామణీ, జోసెఫిన్, అదృష్టమా. ఇలాగ వాటిపే పేర్లు తెలియవుగాని." అన్నాను, ఆ జోసెఫిన్ సంగతి ఆదే ఆవిడగారు కాలేజీలో మనం చదువుకుంటు న్నప్పుడే నిన్ను వల్లె కొట్టించడానికి ప్రయత్నించడ; ఆవిడ అప్పటికే బహుగ్రంథపాంగిణి అయి వుండడమూ. ఉన్నదున్నట్లు చెప్పేశానుసుమా. నోటికొచ్చినట్లా అబద్ధాలు చెప్పమని ఆర్డర్ యిచ్చేవుగా: నిజంచెపితే తప్పేమిటని చెప్పేశాను.

"దాంతో కళ్ళనీళ్ళు తరవాయి - బెజ వాడలో దిగేవేళకి. "ఏమే ఆక్కా అలావున్నా" వని బెజవాళ్ళో రిసీవ్ చేసుకోవడానికి వాళ్ళ బియస్సీ చదివే తమ్ముడొస్తే - "అబ్బే - కొత్త స్నేహితురాలు ఈపక్క కలిసింది. ఈ ఒక్క ప్రయాణంతోనే చాలా దోస్తీ కుదిరిపోయింది. ఒదల్డానికి కష్టంగా ఉంది" అంటూ నేర్పుగా సమర్థించుకొంది.

"ఏమో ...... నువ్వు అన్నిసార్లు ఉత్తరాల్లో రాసి అంత కరక్ట్ గా ప్రోగ్రాములు ఫిక్స్ చేసేవని ( కొంత కుతూహలం వుత్కంఠా లోనూ ఉన్నాయనుకో ) — ఈ నాటకంలో పాత్ర ధరించేనుతప్ప - నాకెంత అసహ్యంగా ఉందో. అనుకోకూడదుగాని, ఇదంతా ఆవిడ మా ఆయన్తో చెప్పినన్ను క్రాస్ పరీక్ష చేస్తే అవును నిజమే; మీ పెళ్ళికాక ముందు నేనూ మూర్తీ ... నాకేమిటో భయంగా వుందిబాబూ.

"దీంతోపాటు ఆవిడకి నేను రాయవలసిన ఉత్తరం నకలు పంపుతున్నాను. అసలు కూడా ఇన్లాండ్ కవరుమీద రాసి ఉంచాను. ఆవిడ అక్కడికి గురువారానికి దిగుతుంది. అప్పటి కందేటట్టు పోస్టు చేస్తాను, తొందరగా సరి చేసుకో."

* * *

"ఒట్టిదే నేను నమ్మను" అన్నట్టు మొహం పెట్టింది విశాలి. ఊర్నించొచ్చి ఉత్తరం చూసుకుని నాకెంతో తృప్తి కలిగింది, వేనసుకొన్న రియాక్షన్ ఆమెలో కలిగినందుకు.

రాత్రి బాగా వాద ప్రతివాదాలు సాగుతాయని ఆశించి పొద్దుపోయేదాకా ఊరంట తిరిగొచ్చాను. క్రిందిగదిలో ఫాన్ పెట్టుకు పడుకుంది విశాల. "కడుపు నెప్పిగా వుంది బాబూ. కొంచెలికి కొద్దిగా జలుబు చేసినట్టుంది కూడాను, లే పొద్దని చెప్పమంది." అన్నది అమ్మ.

"ఏం ఫరవాలేదులే అమ్మా గది దగ్గర కెళ్ళిపోయాను. ఆట్టే చప్పుడు కాకుండా తలుపు గడియేసుకోడం వినిపించింది. "ఓహో" అనుకుని నవ్వుకున్నాను.

మర్నాడు.

ఆ మర్నాడు.

నాలుగోనాడూ - ఏదో ఇది వాదనకొస్తుంది కదాఅని, నేను వేసిన ప్లానంత చెబుదామని. చూశాను. తనంత తాను అడగలేదు. అడగలేదు చూద్దాం ఎన్నాళ్ళోర్చుకుంటుందో అని మొండికేశాను.

"అలుమగల లడాయి

అంత మొందిన రేయి

అనుపమానపు హాయి" అని ఆశపడ్డాను. లడాయీ లేదు. అంతమొందనూలేదు; హాయి అంతకంటే లేదు. నా పని శాశ్వతంగా తరువాయి కథ తెరపై చూడ్డం అయిపోయింది.

"ఇది చాలా మూర్ఖం. నువ్వు రికన్సైల్ కావాలి" అన్నాను.

"పోన్లెండి" అంది విశాల.

నాక్కావలసింది ఇంచుమించు అదే - కాని అదికాదు.

రెండు నెలల తర్వాత ఇందిర వాళ్ళ వూరెళ్తూ మా వూళ్ళోదిగి మా యింటి కొచ్చింది. ఆమెతో విశాల మామూలుగానే ప్రవర్తించిందిట నేను ఊళ్ళోలేను. ఆమె వెళ్ళిపోయాక మా అమ్మ నా వైపు అదోలా చూడ్డం, ఐరుపైన విట్టూర్పు విడవడం, మొదలు పెట్టింది.

"ఛా, అదేమిటి విశాలా; ఇలా జీవితాన్ని చింకి చాప చేసుకుంటున్నావు" అన్నాను.

"పోన్లెండి" అంది విశాల.

అంతే.



ఉత్తమ చికిత్స
ఏకారణముల చేత
నైనా దాంపత్య
సౌఖ్యం అనుభ
వించలేనివారు
వెంటనే 15 పైసల
స్టాంపుతో మమ్ములను సంప్రదించండి:
డా. ఎ. పూర్ణచంద్రరావు
N.D. F. N. F. U. (Ceylon) R.A.M.P.
సెక్సు స్పెషలిస్టు.
P.W.D. క్వార్టర్సువద్ద, మ్యూజియంరోడ్డు
గవర్నరుపేట, విజయవాడ-2